ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 15.09.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నవరాత్రి నుండి జీఎస్టీ రేటును తమ ప్రభుత్వం భారీగా తగ్గించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. భారత్ ఉత్పత్తుల తయారీలో అధిక నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం చాలా ఉందని - కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు.
3. జార్ఖండ్ లోని హజారీబాగ్‌లో నక్సల్ వ్యతిరేక చర్యల్లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయని - కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పారు.
4. దేశ ఈశాన్య రాష్ట్రాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

**EVE BIHAR PM VISIT**

నవరాత్రి నుండి జీఎస్టీ రేటును తమ ప్రభుత్వం భారీగా తగ్గించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు. ఈ రోజు పూర్ణియాలోని షీషా బాడి మైదాన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ మోదీ... జీఎస్టీ తగ్గింపు వల్ల రోజువారీ వినియోగ వస్తువులు చౌకగా మారుతాయని, సబ్బు, పేస్ట్, స్టేషనరీ, దుస్తులు చౌకగా మారడంతో ప్రజలు ఎక్కువ ప్రయోజనం పొందగలుగుతారని అన్నారు. బీహార్, పశ్చిమ బెంగాల్, అస్సాం ప్రాంతాలను చొరబాటుదారుల నుండి విముక్తి చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి అన్నారు. బీహార్ ప్రజలు దుష్పరిపాలన కారణంగా - ఆర్జేడీ, కాంగ్రెస్‌లను అధికారానికి

దూరంగా ఉంచారని మోదీ అన్నారు. అంతకుముందు, ప్రధానమంత్రి 40 వేల కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

**S/B PM MODI**

**NSD**

---------------------------

**GOYAL - IEC**

భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశానికి ఉత్పత్తుల తయారీలో అధిక నాణ్యత ప్రమాణాలను పాటించాల్సిన అవసరం చాలా ఉందని - కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. ఈ రోజు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఎలక్ట్రో-టెక్నికల్ కమిషన్ - IEC 89వ సర్వసభ్య సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.... అధిక ప్రమాణాలను పాటించడం వల్ల ఖర్చులు పెరగవని, పునర్వినియోగాన్ని ప్రోత్సహించడం, వృధాను తగ్గించడం భద్రతను పెంచడం ద్వారా ఖర్చులు తగ్గుతాయని మంత్రి చెప్పారు. ప్రభుత్వం దేశ అవసరాలను తీర్చగలిగే, ప్రపంచ అభివృద్ధికి దోహదపడే - అధిక నాణ్యత గల ఉత్పత్తుల కోసం పర్యావరణ వ్యవస్థను సృష్టించే లక్ష్యాన్ని కలిగి ఉందని గోయల్ అన్నారు.

**NSD**

---------------------------

**RIJIJU WAQF**

వక్ఫ్ సవరణ బిల్లు భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి దీప స్తంభం వంటిందని కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అభివర్ణించారు. ముంబైలో ఆయన ఈ రోజు మీడియాతో మాట్లాడుతూ.. చరిత్రలో సుదీర్ఘ వ్యవధి చర్చ చేపట్టి పార్లమెంట్ ఈ బిల్లును ఆమోదించిందని, పేద ముస్లిం సోదరులు, మహిళలు సహా యావత్ ముస్లిం సమాజానికి ఇది ఎంతో మేలు చేస్తుందని అన్నారు. బిల్లు హేతుబద్ధతను, అన్ని వాస్తవాలను ప్రభుత్వం సుప్రీం కోర్టు

ముందుంచిందని, అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఈ విజన్ కు ఒక విజయమని కిరణ్ రిజిజు వివరించారు.

**S/B KIRAN RIJIJU**

**NSD**

------------------------------

## SHAH - NAXAL OPERATION

జార్ఖండ్ లోని హజారీబాగ్‌లో నక్సల్ వ్యతిరేక చర్యల్లో CRPF - కోబ్రా బెటాలియన్, జార్ఖండ్ పోలీసుల సంయుక్త బృందం - భారీ విజయాన్ని సాధించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఆపరేషన్‌లో కోటి రూపాయల రివార్డు కలిగి ఉన్న - నక్సల్ కమాండర్ సహ్‌దేవ్ సోరెన్ మరణించారని అమిత్ షా ఒక సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. సహ్‌దేవ్ సోరెన్‌తో పాటు, మరో ఇద్దరు రివార్డు నక్సలైట్లు - రఘునాథ్ హెంబ్రామ్, బిర్సెన్ గంజులను కూడా భద్రతా దళాలు హతమార్చాయి. ఈ ఆపరేషన్ తర్వాత, ఉత్తర జార్ఖండ్‌లోని బొకారో ప్రాంతం నుండి నక్సలిజం పూర్తిగా అంతమైందని హోంమంత్రి తెలియజేశారు. త్వరలో దేశం నక్సలిజం సమస్య నుండి పూర్తిగా విముక్తి పొందుతుందని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.

**NSD**

------------------------------

## EVE PM-KOLKATA VISIT

ఆపరేషన్ సిందూర్‌లో సాయుధ దళాల ధైర్యసాహసాలను, దేశ నిర్మాణంలో వారి సహకారాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసించారు. ఈరోజు కోల్‌కతాలోని ఈస్ట్రన్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన CCC-2025 సంయుక్త కమాండర్ల సమావేశంలో నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారత సాయుధ దళాల విజన్ 2047 పత్రాన్ని ప్రధానమంత్రి ఆవిష్కరించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్,

జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రక్షణ సిబ్బంది అధిపతి - జనరల్ అనిల్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. “సంస్కరణల సంవత్సరం - భవిష్యత్తు కోసం పరివర్తన” అనేది - CCC 2025 ఇతివృత్తం.

**NSD**

---------------------------

**DEFENCE-PROCUREMENT MANUAL:**

త్రివిధ దళాల అవసరాలు తీర్చేందుకు రక్షణ కొనుగోళ్ల మాన్యువల్ ను రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆమోదించారు. దేశీయ పరిశ్రమకు సరళతరం చేసిన ప్రక్రియలను అమల్లోకి తెచ్చి సృజనాత్మక ఆవిష్కారాలను ప్రోత్సహించేందుకు ఈ మాన్యువల్ తోడ్పడుతుంది. సవరించిన ఈ పత్రం వల్ల సాయుధ దళాలకు ఆధునిక యుద్ధ కాలంలో సైన్యం అవసరాలు తీర్చేందుకు వీలు కలుగుతుంది.

**NSD**

---------------------------------

## SPECIAL CAMPAIGN

కేంద్ర ప్రభుత్వం వచ్చే నెల 2వ తేదీ నుంచి ఐదవ దశ స్వచ్ఛత, చిరకాలంగా పెండింగ్ లో ఉన్న ఫైళ్ల పరిష్కార కార్యక్రమాన్ని చేపడుతుంది. ఈ కార్యక్రమంలో అనేక రకాల ఫైళ్ల పరిష్కారం, రికార్డుల నిర్వహణను మెరుగుపరచడం, రికార్డులను భద్రపరిచే స్థల నిర్వహణ, ఈ వ్యర్థాల తొలగింపు, కార్యాలయ సముదాయంలో పరిశుభ్రత, సుందరీకరణ చేపట్టడం వంటి అంశాలు ఉంటాయని, కేంద్ర వినియోగ వ్యవహారాల ఆహార, ప్రజా పంపిణీ శాఖ తెలిపింది.

**NSD**

-----------------------

## IMD WEATHER

కొంకణ్, గోవా, బీహార్, ఉత్తరప్రదేశ్‌లతో సహా దేశ ఈశాన్య ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. మధ్య మహారాష్ట్ర మరాఠ్వాడ, పశ్చిమ బెంగాల్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఈరోజు ఇటువంటి పరిస్థితులే ఉంటాయని ఆ శాఖ పేర్కొంది. కోస్తా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తూర్పు ఉత్తరప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, జార్ఖండ్, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

-------------------------------

**NITI AYOG**

నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని అటల్ ఇన్నోవేషన్ మిషన్ చేపట్టిన ఒక వినూత్న కార్యక్రమం ఇండియా, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లోకి ఎక్కింది. ఒకే రోజు నిర్వహించిన వినూత్న ఆవిష్కరణ కార్యక్రమంలో గరిష్ఠ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని రికార్డు సృష్టించినట్లు నీతి ఆయోగ్ తెలిపింది. స్వచ్ఛ భారత్ కు పరిష్కారాన్ని రూపొందించడానికి 9 వేల అటల్ టింకరింగ్ ల్యాబ్ పాఠశాలలోని 4 లక్షల 73 వేల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం ఈ నెల 12న ఆన్ లైన్ ద్వారా ప్రసారమైంది, ఈ కార్యక్రమంలో విద్యార్థులు సొంతంగా డిఐపై వాక్యూమ్ క్లీనర్లను రూపొందించారు. ఈ రోజు అధికారికంగా రికార్డు నమోదైంది.

**NSD**

-------------------------------

**REV UPI-LIMIT**

UPI ద్వారా వ్యక్తులు ఇకపై వ్యాపార పరమైన లావాదేవీలకు ఒక రోజులో మొత్తం 10 లక్షలు బదిలీ చేసేందుకు అవకాశం కల్పించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా NPCL ఈ మేరకు సర్క్యులర్ జారీ చేసింది. నేటి నుంచే ఈ సౌకర్యం అందుబాటులోకి

వచ్చింది.

**NSD**

------------------------------

**SANJIO:HC EP-I**
**15.09.2025**
**EVE BIHAR PM VISIT**

Prime Minister Narendra Modi today said his government has drastically cut the GST rate which will come into force from Navratri. Addressing a public meeting at Sheesha Badi Maidan in Purnea, he said with this the daily use goods will become cheaper, housemakers will be able to more as soap, paste, stationary and garments will become cheaper. The Prime Minister said, the NDA government is committed to free the region of Bihar, West Bengal and Assam from intruders. Mr. Modi said the people of Bihar have kept RJD and Congress out of power for their misrule. The Prime Minister said the prestige and identity both are in danger from RJD and Congress. Earlier, the Prime Minister inaugurated and laid the foundation stone for projects worth over 40,000 crore rupees. <><>

**<><>DHARMENDRA/**

**PURNEA/ MAIL/ 1739 HRS**

**SANJIO:HC EP-I**
**15.09.2025**
**EVE PM-KOLKATA VISIT**

Prime Minister Narendra Modi today attended the Combined Commanders' Conference CCC2025 at the Eastern Command Headquarters Vijay Durg of the Indian Army today in Kolkata. He hailed the armed forces for their courage in Operation Sindoor and their important contribution towards nation building. Today Prime Minister unveiled Indian Armed Forces Vision 2047 document for a future ready armed forces of India. Defence Minister Rajnath Singh, MoS Defence Sanjay Seth, National Security Advisor Ajit Doval, Chief of Defence Staff General Anil Chauhan were present in the event.